నేటి నుంచి కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 29: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కుష్టు వ్యాధి నిర్మూలనపై గురువారం నుంచి అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డాక్టర్ విసయ్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాజంలో లెప్రసీ రోగులను ప్రేమతో ఆదరించాలని, దేశం నుంచి వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని పేర్కొన్నారు. వ్యాధిగ్రస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నేటి నుంచి కెరీర్ కౌన్సెలింగ్‌లో శిక్షణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 29: డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో పట్టణంలోని హోలీ ఏంజెల్స్ హైస్కూల్‌లో జడ్పీ, మోడల్, కేజీబీవీ ఉపాధ్యాయులకు కెరీర్ కౌన్సెలింగ్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు డీఈవో రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు ఈ శిక్షణకు తప్పని సరిగా హాజరయ్యేలా చూడాలని హెచ్ఎంలను ఆదేశించారు.

హైరిస్క్ గర్భిణులను గుర్తించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 29: జిల్లాలో హైరిస్క్ ఉన్న గర్భిణులను వెంటనే గుర్తించాలని ప్రోగ్రాం ఆఫీసర్ విజయ్ కుమార్ సూచించారు. బుధవారం పత్తిపాకలో సమీకృత అధిక ప్రమాద గర్భధారణ నియమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాతా శిశు మరణాల రేటును తగ్గించటానికి కృషి చేయాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు తమ విధి నిర్వహణలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రావణ్, సౌజన్య, ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 29: రాష్ట్రీయ ఆవిష్కార్ సప్తాహ్ పోస్టర్‌ను బుధవారం మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గైడ్ టీచర్ ఝాన్సీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా వర్షపు నీరు నిల్వ చేయడం, వాటర్ కన్జర్వేషన్, సింగిల్ రింగ్ పద్ధతి వంటి అంశాలపై విద్యార్థులు కృత్యా లు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్, ఉప్పలయ్య, శ్రీధర్, తిరుపతి, సతీశ్, వీరభద్రం పాల్గొన్నారు.

తాళ్లూరి నర్సయ్యకు నివాళి

గార్ల, జనవరి 29 : తాళ్లూరి నర్సయ్య వర్ధంతిని బుధవారం బుద్దారం తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు కందునూరి శ్రీనివాస్, భాగం లోకేశ్వరావు, వీరస్వామి, ఉపేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **PEMBARLA RAVI** S/o **CHERALU**, Age: 38, Occu : AGRICULTURE, R/O., H.NO. 2-36, Village : KOLANPALLY, MNDL : RAYAPARTHI, DIST ; WARANGAL , STATE : TELANGANA. Changed my son name from **PENBARLA HOMNNATH** TO **PEMBARLA ABHIRAM** for all purposes.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ఇసుక ట్రాక్టర్ల ఇష్టారాజ్యం

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- కందకాలను సైతం లెక్కచేయడం లేదు
- దళారులను అరకట్టి దారివ్వాలని అన్నదాతల వేడుకోలు

నెల్లికుదురు, జనవరి 29 : ఆకేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఘటన మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత రైతుల కథనం ప్రకారం.. గ్రామంలో ఆకేరు వాగులో డొంక దారి ఉంది. ఆ దారి వెంట ఇసుక వ్యాపారులు ఇష్టారాజ్యంగా రాత్రీపగలు తేడాలేకుండా నిత్యం అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో ఆ రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ఆ దారి వెంట వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గతంలో తహసీల్దార్ కందకాలు తవ్వించినప్పటికీ ఇసుక దందా మాత్రం ఆగడం లేదు. రోడ్డు ధ్వంసం చేస్తున్న వ్యాపారులు మాత్రం డబ్బులు సంపాదించుకుంటున్నారు. ఆ మార్గం గుండా వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని రైతులు బొల్లు రమేశ్, తాళ్ల శ్రీపాల్‌రెడ్డి, ఓలాద్రి వెంకన్న, వేణు, తాళ్ల వెంకట్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, ఆదిరెడ్డి, బొల్లు మురళి, రాములు కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్లతో అధ్వానంగా మారిన పొలాలకు వెళ్లే దారి

విద్యుదాఘాతంతో మహిళకు తీవ్ర గాయాలు

గంగారం, జనవరి 29 : కూతురి ఇంటికి వచ్చిన తల్లి కరెంటు షాక్‌కు గురై తీవ్ర గాయాల పాలైన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం దుబ్బగూడెం గ్రామానికి చెందిన పెనక సారక్క తన కూతురు గ్రామం గంగారానికి వచ్చింది. బుధవారం మధ్యాహ్నం కూతురి పిల్లలు అంగన్‌వాడీ సెంటర్‌లో ఉండడంతో వారిని చూడడం కోసం అక్కడికి వెళ్లింది. ఈ క్రమంలో అక్కడ బీఎస్ఎన్ఎల్ టవర్ కోసం 33 కేవీ లైన్ పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తెగి ఆమె మీద పడడంతో అపస్మారక స్థితికి వెళ్లింది. వెంటనే సిద్ధబోయిన రమేశ్ ఆమెకు సీపీఆర్ చేయడంతో స్పృహలోకి వచ్చింది. అనంతరం 108 వాహనంలో మెరుగైన వైద్యం కోసం నర్సంపేట దవాఖానకు తరలించారు.

చిక్సిత పొందుతూ ఒకరి మృతి

మరిపెడ, జనవరి 29 : చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన ఘటన మరిపెడ పురపాలక సంఘం పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. మరిపెడ పూల బజార్ చెందిన ఎస్‌కే మదార్ (56) భార్య చనిపోవడంతో కొంత కాలంగా మానసిక ఆందోళనకు గురయ్యాడు. ఈ క్రమంలో ఇంటో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగడంతో గమనించిన కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఏరియా దాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడే చిక్సిత పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : తగరం ఉప్పలయ్యపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. బుధవారం స్థానిక ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న ఉప్పలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీరోలు మండలం కేంద్రంలో కుల పెద్ద మనుషుల సమక్షంలో నిర్వహిస్తున్న పంచాయితీలో మూకుమ్మడి ఉప్పలయ్యపై దాడి చేసిన వారిని వెంటనే పోలీసులు గుర్తించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగన్న, నరేశ్, రాము పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

మరిపెడ : అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మరిపెడ/మహబూబాబాద్ రూరల, జనవరి 29 : రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణ కిశోర్ అన్నారు. రోడ్డు భద్రతా మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రోడ్డుపై ప్రయాణించే సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్ గౌడ్, మరిపెడ, ఎస్సైలు సతీశ్, సంతోష్, సీరోలు ఎస్సై నాగేశ్ పాల్గొన్నారు. అలాగే, మహబూబాబాద్ పట్టణంలో అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిచరణ్ ఆధ్వర్యంలో క్యాబ్స్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, డీసీఎం క్యాబ్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మరిపెడ, జనవరి 29 : ఇటీవల బస్టేషన్‌లో చోరీకి గురైన సెల్ ఫోన్‌ను తిరిగి బాధితుడికి ఎస్సై సతీశ్ బుధవారం అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కిరణ్‌కు చెందిన రూ.75 వేల విలువ చేసే సెల్ ఫోన్ బస్టేషన్‌లోని కార్గోలో చోరీ కావడంతో బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దార్యప్తు చేసిన పోలీసులు ఖమ్మంకు చెందిన బిచ్చగాళ్లు ఎత్తుకెళ్లారని తెలయడంతో కానిస్టేబుల్ ముజాఫర్ చాకచక్యంగా వ్యవహరించి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నాడు. ఈ సందర్భంగా కానిస్టేబుల్‌ను సీఐ, ఎస్సైలు అభినందించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

మరిపెడ, జనవరి 29 : ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న లక్ష్మ తండా ఫిల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు బుధవారం ఏపీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిల్డ్ అసిసెంట్ ఐనాల మైసయ్య కొన్ని గ్రూపుల వారు పని చేయకుండానే హాజరు వేసి, వచ్చి డబ్బులను వారితో కలిసి తీసుకుంటున్నాడని ఆరోపించారు. ఫిల్డ్ అసిసెంట్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గండి బుచ్చిబాబు, అనిల్, మనోజ్, నవీన్, శివలింగయ్య, ఆశోక్, సత్యనారయణ పాల్గొన్నారు.

'మహిళా సంఘాలకు లోన్ మంజూరు చేయలేదు'

డోర్నకల్ జనవరి 29 : డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని యాదవనగర్‌లో వెలుగు సమాఖ్య సంఘంలోని ఆదర్శ మహిళా ఖాతాలను హోల్డ్‌లో ఉంచినట్లు డోర్నకల్ ఎస్బీఐ మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఆదర్శ గ్రూప్ ఒకటో లీడర్ మూడు నెలల క్రితం విదేశాలకు వెళ్లారని, దీంతో ఆమె లేకుండా గ్రూప్ లోన్ మంజూరు చేశారని సలీమా అనే మహిళా మెస్మా డీఎంసీ, మున్సిపల్ కమిషనర్, ఎస్బీఐ మేపేజర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై ఎస్బీఐ మేనేజర్‌ను వివరణ కోరగా మహిళా సంఘానికి లోన్ మంజూరైందని, కానీ అందులోని మహిళల ఖాతాలకు డబ్బులు బదిలీ చేయకుండా హోల్డ్‌లో పెట్టామని తెలిపారు. ఇదే విషయమై డీఎంసీ విజయను ఫోన్‌లో వివరణ కోరగా ఆర్‌పీ ద్వారా ఏమైనా తప్పు జరిగితే అతడికి మెమో జారీ చేస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ తనకు ఈ రోజే ఆ విషయం తెలిసిందని, దీనిపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్

నెల్లికుదురు, జనవరి 29 : ప్రజా సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని శనిగకుంట తండాలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అధికారంలోకొచ్చి 14 నెలలు గడుస్తున్నా ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇచ్చాన హమీల్లో ఒక్కటి కూడా నేరవేర్చక పోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు చిర్ర యాకన్న, నక్క యాకన్న, యుగేంధర్, మైబు, సోములు, శ్రీను, లక్ష్మణ్, రాములు, బాలాజీ, అమ్మి పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది వేతనంలో కోతలు

లబోదిబోమంటున్న సిబ్బంది

నర్సింహులపేట, జనవరి 29 : అసలే నెలల తరబడి వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న జీపీ సిబ్బంది వేతనాల్లో కోతలు విధిస్తుండడంతో లబోదిబోమంటున్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 123 మంది పని చేస్తున్నారు. ఇందులో 22 మంది కారోబార్లు ఉన్నారు. అన్‌లైన్‌లో పేరు ఉన్న వారికి వేతనం రూ.9500 ఉండగా లేని వారికి రూ.5వేల నుంచి రూ.9వేల వరకు అందిస్తున్నారు. అయితే, డిసెంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనానికి నిధులు వచ్చాయి. అయితే, సిబ్బంది వేతనాల్లో కోతలు విధించి కొంతమంది సిబ్బందికి రూ.45వేలు, మరో కొంత మందికి రూ.16 నుంచి 20 వేల వరకు మాత్రమే అందించారు. గ్రామ పంచాయతీల్లో పని చేయలేదనే కారణంతో ఇలా కోతలు విధించారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సిబ్బంది వేతనంలో కోతలు విధించి, నిధులు స్వాహా చేసే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చాలీచాలని వేతనంతో పని చేస్తున్న జీపీ సిబ్బంది వేతనంలో కోతలు విధిస్తే కుటుంబ పోషణ ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనంలో కోతలు విధించిన డబ్బులు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఇన్‌చార్జి ఎంపీడీవో యాకయ్యను వివరణ కోరగా విషయం తన దృష్టికి రాలేదని, గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి ఐదు నెలల వేతనం వచ్చిందని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి వేతనంలో కోతలు విధించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెంకు కార్మికుల వేతనాలు పెంచాలి

బయ్యారం, జనవరి 29 : పెంకు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెళ్లి కృష్ణ అన్నారు. యజమానుల మొండి వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో బుధవారం పెంకు కార్మికులు ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరెళ్లి కృష్ణ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో పెంకు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికుల వేతన ఒప్పందం ముగియగా డిసెంబర్ 13న యూనియన్ తరపున పరిశ్రమ యజమానులకు డిమాండ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు కనీసం రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ, యజమానులు వేతనాల పెంపునకు అంగీకరించడం లేదన్నారు. వెంటనే జీతాలు పెంచి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు అమలు చేయాలని కోరారు. లేకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు బీ రామ్‌సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్కే మదార్, నాయకులు మూతి రాంబాబు, ఎస్ దుర్గాప్రసాద్, ఎస్ రాంబాబు, భుక్యా లింగయ్య, శ్రీరాములు, స్వరూప పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పెంకు పరిశ్రమ కార్మికులు

జాబ్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలి

గార్ల, జనవరి 29 : ఉపాధి హామీ పథకంలో కొత్తగా జాబ్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మధుసూదన్‌రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రజావేదిక సోషల్ ఆడిట్ 16వ సామాజిక తనిఖీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 419 పనులకు రూ.5.61కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఇందులో రూ.20.45లక్షలు మెటీరియల్‌కు, రూ.4.51కోట్లు ఇతరములకు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు, పీవోలు కొత్త జాబ్‌కార్డులకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతికి పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, మండలంలో 20 గ్రామ పంచాయితీల్లో జాబ్ కార్డ్‌ల సమస్య ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఎక్కువ శాతం ఎంబీలలో సంతకాలు లేకుండానే నిధులు విడుదల కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ అధికారి ఆదాం, విజిలెన్స్ అధికారి యాకోబు, ఏపీవో సచిన్ స్వరూప్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న పీడీ మధుసూదన్ రాజు

చిట్యాలలో స్టడీ చైర్స్ అందిస్తున్న సేవాతరుణి ప్రతినిధులు

స్కూళ్లకు స్టడీ చైర్స్, గ్రీన్‌బోర్డులు అందజేత

పెద్దవంగర, జనవరి 29 : మండలంలోని చిట్యాల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు హెచ్ఎం విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ సేవా తరుణి అధ్యక్షురాలు మాధవపెద్ది వాణి ఆధ్వర్యంలో బుధవారం రూ.10 వేల విలువ చేసే స్టడీ చైర్స్ అందజేశారు. అలాగే, రామచంద్ర తండాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిక్కాల సతీశ్ రూ.7వేల విలువ చేసే గ్రీన్ బోర్డులను చిన్నవంగర ప్రాథమికోన్నత పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు లక్ష్యంతో చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, కోటేశ్వర్, సురేందర్, ప్రభాకర్, యుగేంధర్, మల్లేశ్, రమేశ్, కరుణ, ప్రకాశ్, సేవాతరుణి ప్రతినిధులు ఉమాదేవి, రజిత, శైలజ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

స్టడీ మెటీరియల్ అందిస్తున్న సీఐ రవికుమార్

బయ్యారం, జనవరి 29 : విద్యార్థులు చదువుల్లో రాణించాలని గార్ల, బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి అన్నారు. మండలంలోని కొత్తగూడెం పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఎఫ్‌హెచ్‌సీ ఫౌండేషన్, మిషన్ విజ్ఞాన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పరీక్ష పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోనే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు మోహన్, హెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు రవి, రాజేశ్, వెంకటనారాయణ, చిరంజీవి పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి

బయ్యారం జనవరి 29 : లంబాడీల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ జయంతి రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని సేవాలాల్ సేన లంబాడీ ఐక్య వేదిక మండల అధ్యక్షుడు జర్పుల శ్రీను నాయక్, ఉద్యోగ సేన రాష్ట్ర నాయకుడు సునీల్ నాయక్ కోరారు. లంబాడీ కుల సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుదవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా వేడుకలను నిర్వహించడానికి నిధులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ధరావత్ నాగు నాయక్, బానోత్ రాజేశ్, సర్పంచ్ వాంకుడోత్ జగన్, సేవాలాల్ సేన మండల మాజీ అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న నాయక్, నాయకులు గోపాల్ నాయక్, రేపంత్ నాయక్, గోపాల్ నాయక్, ప్రసాద్ నాయక్, వెంకటేశ్ నాయక్, కోటేశ్ నాయక్ పాల్గొన్నారు.

ఇస్రో విజయం దేశానికి గర్వకారణం

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : ఇస్రో విజయం దేశానికే గర్వకారణం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని గాదె రుక్మారెడ్డి పాఠశాలలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 కిలోల బరువు గల ఉపగ్రహంతో మొదలై నాలుగు వేల టన్నుల బరువు ఉన్న ఉపగ్రహాలను నింగిలోకి పంపే స్థాయికి భారత్ చేరుకుందన్నారు. అమెరికాకు దీటుగా ఇస్రో కొత్త ఆవిష్కరణలు చేస్తున్నట్లు తెలిపారు. ఇస్రో విజయాల స్ఫూర్తితో విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో రీనా గోపీ కృష్ణ, రజితామాధవ్, గంగాధరి, బాలరాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో జిల్లాకు బంగారు పతకం

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో జిల్లాకు బంగారు పతకం వచ్చినట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో పది కిలోమీటర్ల పరుగు పందెంలో మానుకోట పోలీస్ శాఖ ఏఆర్ కానిస్టేబుల్ లింగన్న ప్రథమ స్థానంలో నిలిచి, బంగారు పతకాన్ని గెలుచుకున్నారని పేర్కొన్నారు. కేవలం 34 నిమిషాల్లో పది కిలోమీటర్లు పూర్తి చేసిన లింగన్నను ఎస్పీ అభినందించారు.

మహిళా రక్షణ చట్టాలపై శిక్షణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : మహిళా రక్షణ చట్టాలపైన ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుగులోత్ దేశీరాం నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ పేరుతో విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన, ఆత్మస్థైర్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ గేమ్స్, నేరాలు, హింస, దురాచారాలు మహిళల రక్షణపై ప్రోగ్రాం ప్రాజెక్ట్ ఆఫీసర్ సుచిత్ర కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏసీఎంవో రాములు, జీసీడీవో విజయ, హెచ్ఎం పొడుగు నర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అన్నారు. బుధవారం పట్టణంలోని కాలేజీలో పూల అలంకరణ మొక్కలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణా ఆదిత్య ఆదేశాలతో కళాశాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కళాశాలల్లో చదివేలా చూస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు రవి కిరణ్, రియాజ్, నవీన్, సురేందర్, భార్గవి, స్వాతి పాల్గొన్నారు.

నేడు గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : ఎన్నికల్లో 420 హామీ లిచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ 420 రోజులు గడిచినా హామీలను నెరవేర్చనందున గురువారం గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసి, నిరసన తెలుపాలని మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీకి నివాళులర్పించి, రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించేలా జిల్లాలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలుపాలని వారు కోరారు.

దొడ్డి కొమురయ్య సినిమా పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, జనవరి 29 : దొడ్డి కొమురయ్య సినిమా షూటింగ్ పోస్టర్ బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళితరత్న కొండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పేరున సినిమా తీయడం అభినందనీయమన్నారు. అలాంటి మహానుభావుల ఆశయాలను సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందరూ ఈ సినిమాను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సీరయ్య, భద్రయ్య, సందీప్, వీరన్న పాల్గొన్నారు.